# మత్తుకు బానిసలుగా మారకుండా ఉండాలి అంటూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ర్యాలీ





**బజార్ హత్నూర్, డిసెంబర్ 31(డిడి9వార్త):** జాతీయ సేవా పథకం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ బజార్ హత్నూర్ జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 5వ రోజు అయిన బుధవారం రోజు మత్తు పదార్థాలు అయిన గంజాయి, కొకైన్ తదితరము ల్లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలుపుతూ, ర్యాలీ ని కొలహరి గ్రామం లో నిర్వహించారు. గ్రామంలో ర్యాలీనిర్వహించిగ్రామస్తులందరికీ కూడా మత్తు పదార్థాలను అలవాటుగా చేసుకొంటే ఏలాంటి దుష్పరినామాలు కలుగుతాయానేది అవగాహన కల్పి%శీ%చారు. మత్తు పదార్థాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని తెల్సి కూడా కొందరు వాటికీ బానిసలుగా మారుతుండటంతో అలాంటి వారి కుటుంబంలు రోడ్డున పడి చిన్నా భిన్నం అవుతున్నది సమాజం గుర్తు ఎరిగి మసలు కోవాలని తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థులు' సే నో టూ డ్రగ్స్'అనే నినాదం చేస్తూ ర్యాలీలో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త షిండే జ్ఞానేశ్వర్, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్,నవీన్ రెడ్డి,అశోక్ రెడ్డి, భీమేష్, సుభాష్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యూట్యూబర్ అన్వేష్ పై కేసు నమోదు.

**- అన్వేష్ ను దేశద్రోహిగా ప్రకటించాలి: హిందూ సంఘాలు**



**ఖమ్మం, డిసెంబర్ 31(డిడి9వార్త):-** దేవతలను దూషించిన యూట్యూబర్ అన్వేష్ను భారత్కు రప్పించి కఠిన చర్యలు తీసుకొని, దేశద్రోహిగా ప్రకటించాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అటు అన్వేష్పై టీజీ లో వరుసగా కేసులు నమోదవుతున్నాయి. సినీనటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి ఫిర్యాదుతో పంజాగుట్ట పి ఎస్ లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. త్వరలో నోటీసులు జారీ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఖమ్మంలోనూ కేసు నమోదైంది. హిందూ దేవతలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని యూట్యూబర్ అన్వేష్(నా అన్వేషణ)పై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. సీతాదేవి, ద్రౌపదిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియో విడుదల చేశాడని దానవాయిగూడెం గ్రామానికి చెందిన సత్య నారాయణరావు ఫిర్యాదు చేశారు. అంతకుముందు వైజాగ్లోనూ అన్వేష్పై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. అటు ఆయన ద్రౌపదిని ఉద్దేశించి రేప్ అంటూ పోస్ట్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# బాన్సువాడ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

**- ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని**
**- పోచారం శ్రీనివాస్ రెడ్డి**









**బాన్సువాడ, డిసెంబర్ 31(డిడి9 వార్త):** బాన్సువాడ నియోజకవర్గంలో పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మొత్తం 78 మంది లబ్ధిదారులకు రూ.78,09,048/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రుద్రూర్ మండలంలో 31 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, 20 మంది షాది ముబారక్ లబ్ధిదారులకు కలిపి మొత్తం 51 మందికి రూ.51,05,916/- చెక్కులు అందజేశారు. అదేవిధంగా చిక్కడపల్లి గ్రామంలో 17 మందికి, రాయకూర్ గ్రామంలో 13 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. చందూర్ మండలంలో 25 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, ఇద్దరు షాది ముబారక్ లబ్ధిదారులకు కలిపి మొత్తం 27 మందికి రూ.27,03,132/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, మహిళల భవిష్యత్ భద్రతే లక్ష్యంగా ఈ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్, చందూర్ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

**- జిల్లా పరిషత్ హైస్కూల్ బాన్సువాడలో అవగాహన కార్యక్రమం**




**బాన్సువాడ,డిసెంబర్ 31(డిడి9 వార్త):** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందరరేగా బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలుపై విస్త ృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులకు రోడ్డు దాటే విధానం, హెల్మెట్ ధరించాల్సిన అవసరం, వాహనాలను నియంత్రిత వేగంతో నడపడం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత తదితర అంశాలపై వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐపి రాములు, ఏఎస్ఐ సీతారామమ్మ గారితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ద

# డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి ఆలయ దర్శనం

**- తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఏల**
**మల్లికార్జున్ ప్రత్యేక పూజలు**
**- మండల కేంద్రంలో ఘన స్వాగతం**















**కామారెడ్డి,డిసెంబర్ 31(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ శివారులో ప్రసిద్ధ గాంచిన తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ బుధవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. డీసీసీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన చేపట్టిన తొలి ఆలయ దర్శనం కావడం ఈ సందరరేగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందరరేగా ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, జిల్లా ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం స్వామివారి ఆశీస్సులు కోరుకున్నారు. అంతకుముందు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డీసీసీ చీఫ్కు ఘన స్వాగతం పలికాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు, లింగాయత్ సమాజ్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉపసర్పంచులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం వారందరితో కలిసి ఆలయానికి ర్యాలీలా వెళ్లి సమూహ దర్శనం చేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనగా, డీసీసీ అధ్యక్షుల తొలి దర్శనం సందరరేగా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని, ధైర్యాన్ని కలిగించిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయిని శంకర్,బస్వారాజ్ పటేల్,ఏఎంసీ డైరెక్టర్ గోండ్ల రాజు,మండల ఉపాధ్యక్షులు గోండ్ల శ్రీనివాస్కాం, గ్రేస్ పార్టీ యువనాయకులు మియపురం శశికాంత్ కార్యకర్తలు పాల్గొన్నారు

# నేలమ్మ ఒడిలో విద్యార్థుల 'నాటు' పాఠాలు



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** పాఠ్యపుస్తకాల్లో చదివిన పాఠాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సాలూర పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం బురద పొలంలోకి దిగారు. గ్రామానికి చెందిన రైతు కన్నే హన్మాండ్లు వ్యవసాయ క్షేత్రాన్ని జీవశాస్త్ర కాంప్లెక్స్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల బృందం సందర్శించింది. ఈ సందరరేగా అగ్రికల్చర్ వెకేషనల్ విద్యార్థులు నాటు వేసే పద్ధతిని స్వయంగా తెలుసుకున్నారు. కేవలం పరిశీలించడమే కాకుండా, విద్యార్థులు ఉత్సాహంగా పొలంలోకి దిగి నారు పీకి, నాట్లు వేశారు. మేమంతా వ్యవసాయ కుటుంబాల నుంచే వచ్చాం.. మాకు నాటు వేయడం, వరి కోయడం వంటి పనులు చిన్నప్పటి నుంచే తెలుసు అని విద్యార్థులు గర్వంగా చెప్పడం అక్కడి వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజీ మంజుష మాట్లాడుతూ, దేశానికి వెన్నెముక అయిన రైతు గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. రైతు కష్టపడితేనే రాజ్యానికి అన్నం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర కాంప్లెక్స్ ఉపాధ్యాయులు విఠల్ కాంబ్లే, గందం సాయిలు, అరుణ్ కుమార్, విజయ్ కుమార్, అబ్బయ్య థామస్, నగేష్, రామ్, గోగినేని శ్రీనివాస్, అనురాధ, సుప్రజ, సంధ్య కోడలి, భాస్కర్, రమణలతో పాటు వెకేషనల్ ఉపాధ్యాయులు మేడి రవి, జాదవ్ అక్షయ్, విద్యాసాగర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సభ్యులందరి భాగస్వామ్యంతో రీజియన్ కానారేన్స్

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** ఫిబ్రవరి 8న నిర్వహించ తలపెట్టిన లయన్స్ రీజియన్ కానారేన్స్ను అందరి భాగస్వామ్యంతో అత్యంత ఘనంగా నిర్వహించుకుందామని బోధన్ రూరల్ రీజియన్ చైర్మన్ లయన్ పావులూరి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కానారేన్స్ విజయవంతం కోసం ప్రత్యేక నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రీజియన్ పరిధిలోని ప్రతి క్లబ్ తమ సేవా కార్యక్రమాల వివరాలను గడువులోగా అందజేయాలని ఆయన సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన యాక్టివిటీస్, సేవా కార్యక్రమాల ఫోటోలు, స్క్రాప్ బుక్, అడ్మినిస్ట్రేషన్ బుక్, ఫీజులు మరియు ఖర్చుల పూర్తి వివరాలను జనవరి 10వ తేదీ లోపు జోన్ చైర్మన్లు, రీజియన్ చైర్మన్ లేదా కానారేన్స్ కమిటీకి సమర్పించాలన్నారు. క్లబ్ సభ్యులు ఇచ్చే నివేదికల ఆధారంగానే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ పరిధిలోని క్లబ్ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు, పీఆర్సీలు, డీఎస్లు, డీసీలు, జోన్ చైర్మన్లు, రీజియన్ కో-ఆర్డినేటర్లు మరియు సీనియర్ సభ్యులు భాగస్వాములు కావాలని కోరారు.

# జర్నలిస్టుల బస్ పాస్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- ఆర్టీసీ డిపో మేనేజర్‌కు టీయుడబ్ల్యూజే వినతి



**కామారెడ్డి,డిసెంబర్ 31(డిడి9 వార్త):** జర్నలిస్టులకు సంబంధించిన ఆర్టీసీ బస్సు పాసుల జారీలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ అధ్యక్షుడు రజనీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలోని డిపోలో జర్నలిస్టులకు జారీ చేస్తున్న పాసుల్లో ప్రింటింగ్ సరిగా రావడం లేదని, దాంతో ప్రయాణ సమయంలో బస్సు సిబ్బందితో అనవసర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. అలాగే పాసులను లామినేషన్ చేసి ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగిన జర్నలిస్టులకు కొందరు సిబ్బంది 35 కిలోమీటర్ల వరకే ప్రయాణం అనుమతి ఇస్తామంటూ ఇబ్బందులు పెడుతున్నారని, ఇది పూర్తిగా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కులను గౌరవిస్తూ ఈ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ వినతికి స్పందించిన డిపో మేనేజర్ దినేష్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షులు రాజేష్, అబిద్, శంకర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనం చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్











**కామారెడ్డి,డిసెంబర్ 31(డిడి9 వార్త):** జిల్లా కేంద్రంలోని బాలసదనంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలతో కలిసి సహపంక్తి భోజనం చేసి, వారి సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. బాలల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. భోజనం సమయంలో చిన్నారులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారు భవిష్యత్తులో ఏమవ్వాలనుకుంటున్నారో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల సమాధానాలను ఆనందంగా స్వీకరిస్తూ వారి కలలు నెరవేరేలా క ృషి చేయాలని ప్రోత్సహించారు. అనంతరం రూ. 134.9 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బాలసదనం భవనాన్ని పరిశీలించి, అన్ని హంగులతో మార్చి నెలలోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ రవితేజ, జిల్లా మహిళా సంక్షేమ అధికారి ప్రమీల, , జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సంబంధిత అధికారులు, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత కోసం వాహనాలపై విస్తృత తనిఖీలు







**కామారెడ్డి,డిసెంబర్ 31(డిడి9 వార్త):** జిల్లాలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లు తదితర వాహనాలలో ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా పరిగణలోకి తీసుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు గాంధారి ప్రాంతంలో విస్త ృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి మధుకర్ గుర్తించి సీజ్ చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో 30 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రహదారి భద్రతా నియమాలు కట్టుబాటుగా పాటించేలా రవాణా శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** కుల బాంధవులందరూ ఐక్యతతో ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని పద్మశాలి సంఘం బోధన్ పట్టణ అధ్యక్షుడు గుర్రం సంతోష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పద్మశాలి బంధువుల సమక్షంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యుల సంక్షేమం కోసం తమ కమిటీ నిరంతరం క ృషి చేస్తుందని తెలిపారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా విలేజ్ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ పట్వారీ, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్, బొడ్డు సురేష్, ఆర్డీఓ ఆఫీస్ ఏఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ లోలా శంకర్, ఇరిగేషన్ ఏఈలు శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పద్మశాలీలు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బిల్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మునిగిరి నవీన్ కుమార్, సలహాదారు చిలుక రాములు, కమిటీ సభ్యులు శ్రీరామ్ నవీన్, బేతి గంగారాం, గంగుల శ్యామ్ మరియు పద్మశాలి సహోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాన్సువాడ సీనియర్ నేతలతో డీసీసీ చీఫ్ ఏలే మల్లికార్జున్ భేటీ









**బాన్సువాడ, డిసెంబర్ 31(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ బుధవారం బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని, అలాగే రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుని బాన్సువాడలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి, కాసుల బాలరాజుకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, నియోజకవర్గ అభివ ృద్ధి, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై స్నేహపూర్వక వాతావరణంలో విస్త ృతంగా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివ ృద్ధి కార్యక్రమాల అమలు విషయంలో సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరంపై కూడా పరస్పర అవగాహన ఏర్పడినట్లు సమాచారం. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో విశేష ప్రాధాన్యత సంతరించుకుంది.

# నాగన్ పల్లి గ్రామానికి బస్సులు నడపాలి



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** బోధన్ మండలంలోని నాగన్ పల్లి గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ విద్యార్థి సంఘం నాయకులు బుధవారం బోధన్ డిపో సూపరింటెండెంట్ గిరీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ.. నాగన్ పల్లి గ్రామంలోకి బస్సులు రాకపోవడం వల్ల పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్, సాలూర వెళ్లే విద్యార్థులు గ్రామం నుండి కొత్త రోడ్డు వరకు సుమారు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు సైతం రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులు, వ్యాన్లు, లారీలు అన్నీ తిరుగుతున్నాయి.. మరి ప్రభుత్వ బస్సులు లోపలికి రావడానికి ఇబ్బంది ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల చదువులను ద ృష్టిలో ఉంచుకుని, తక్షణమే నాగన్ పల్లి గ్రామంలోకి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి రాజన్న, డివిజన్ అధ్యక్షుడు గంగా శంకర్, విద్యార్థి సంఘం నాయకులు సతీష్, వంశీ, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌ను తెలివిగా వినియోగించాలి

- వాసవి హైస్కూల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం






**బాన్సువాడ,డిసెంబర్ 31(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలోని వాసవి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో సెల్ ఫోన్‌ను తెలివిగా ఉపయోగించడం ఎలా అనే అంశంపై ఈరోజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సెల్ ఫోన్ వినియోగంపై న ృత్య ప్రదర్శనలు, నినాదాలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సెల్ ఫోన్‌ను అనవసర విషయాలకు కాకుండా విద్య, విజ్ఞానం, అవసరాలకు ఎలా ఉపయోగించుకోవాలో సందేశాలు అందించారు. విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకోగా, సెల్ ఫోన్ వాడకంపై సజాగ్రత్తగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లో బలంగా చాటాయి. ఈ కార్యక్రమంలో వాసవి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి. లక్ష్మీ శ్వేత గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బ ృందం పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# పోలీస్ శాఖలో సేవలు మరువలేనివి : సీపీ పి.సాయి చైతన్య




**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** పోలీస్ శాఖలో నిబద్ధతతో విధులు నిర్వహించి, ప్రజలకు సేవలు అందించిన అధికారుల సేవలు ఎంతో ఘననీయమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కొనియాడారు. బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డిసెంబర్ నెలలో పదవీ విరమణ, స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన నలుగురు సిబ్బందికి వీడ్కోలు సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు వృత్తిలో ఎంతో పని ఒత్తిడి ఉంటుందని, అటువంటి వత్తిడిని తట్టుకొని ఎటువంటి రిమార్కు లేకుండా సుదీర్ఘ కాలం పాటు సర్వీసు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ పొందిన ప్రతి ఉద్యోగికి పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం పదవీ విరమణ పొందిన కె.చందర్ రాథోడ్ (సీఐ, స్పెషల్ బ్రాంచ్), సి.హెచ్. ముక్తేశ్వరరావు (ఏ.ఆర్.ఎస్.ఐ), పి. సంజీవ్ (హెడ్ కానిస్టేబుల్, ధర్పల్లి), ఆర్. శివకుమార్ (హెడ్ కానిస్టేబుల్, టౌన్-3) లను శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీలు బస్వారెడ్డి (అడ్మిన్), కే.రామచంద్రరావు (ఏ.ఆర్), స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, తిరుపతి, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు కార్యక్రమం



**బాన్సువాడ,డిసెంబర్ 31(డిడి9 వార్త):** బీర్కూర్ మండలకేంద్రంలోని కర్రోళ్ళ ఈరవ్వ గంగారం ఇందిరమ్మ ఇంటి వద్ద శుభ సూచకంగా ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మ తేజ, ఉప సర్పంచ్ పరమేష్,ఎంపీడీవో శ్రీనిధి, ఎంపీవో మెహబూబ్, సెక్రటరీ గంగారం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొరిమే రఘు, సత్య కిరణ్, యమ చిన్న రాములు, రఫీ, వార్డు సభ్యురాలు అరిగే గాయత్రి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు శాశ్వత నివాస సదుపాయం కల్పించడం ఎంతో అభినందనీయమని, ఇందిరమ్మ ఇళ్లు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# చౌట్ పల్లిలో సహస్ర ప్రత్యంగిరా మహామంత్ర యజ్ఞం'

**- నేటి నుండి ప్రత్యంగిరా అమ్మవారి మహాయజ్ఞం**
**- హంపి పీఠాధిపతుల కరకమలములచే ప్రారంభం**
**- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: ధర్మకర్త భువన గంగా ప్రసాద్**



కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో వెలిసిన కోటి లింగాల గుట్టపై నేటి నుండి ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది. శ్రీ ఉమా పార్థివ కోటి లింగేశ్వర స్వామి దేవస్థానం (మహా ప్రత్యంగిరా శక్తి పీఠం) వేదికగా లోకకళ్యాణార్థం 'సహస్ర ప్రత్యంగిరా మహామంత్ర యజ్ఞం' నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. శివ ముక్కోటి ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ యజ్ఞ క్రతువు హంపీ పీఠ మహా సంస్థానాధీశ్వరులు, జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతీ మహాస్వామి వారి పర్యవేక్షణలో, వారి కరకముల ద్వారా శాస్త్రోక్తంగా ప్రారంభం కానుంది. గురువారం నుండి శనివారం వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ మహమంత్ర యజ్ఞం కొనసాగుతుంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో చౌట్ పల్లి పరిసర గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భువనగంగా ప్రసాద్ దీక్షితులు, శితికంత శర్మ, షణ్ముఖ శర్మ కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యజ్ఞం అనంతరం ప్రతిరోజూ భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని వారు పేర్కొన్నారు.

# నసురుల్లాబాద్ మండలంలో నూతన సర్పంచులకు ఘన సన్మానం

**- ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి**









**బాన్సువాడ, డిసెంబర్ 31(డిడి9 వార్త):** నసురుల్లాబాద్ మండల పరిధిలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులతో మైలారం గ్రామ శివారులోని కొచ్చేరి మైసమ్మ ఆలయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల వారి బాధ్యతను గుర్తు చేస్తూ, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని మొత్తం 19 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 14 గ్రామపంచాయతీలలో పోచారం బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా విజయం సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర సర్పంచులు, వార్డు సభ్యులదేనని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సత్వరంగా సమకూర్చాలని సూచించారు. గ్రామీణ ప్రజలు ఎంతో నమ్మకంతో తమను ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని నూతన ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్యామల,తాజా మాజీ ఎంపీపీ విట్టల్, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్క శ్రీనివాస్ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పంచరెడ్డి శ్రీకాంత్



**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం రాత్రి హోరాహోరీగా సాగాయి. అర్ధరాత్రి వెలువడిన ఫలితాల్లో అధ్యక్షుడిగా పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వాగ్మారే సుభాష్, నిర్వహణ కార్యదర్శిగా రాజు, ఉపాధ్యక్షులుగా బైస సంగీత, సతీష్‌గౌడ్, గోవిందరాజు, సంయుక్త కార్యదర్శులుగా ఐరవేణి సురేష్, రవినాయక్, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఆడెపు శ్రీనివాస్, రవికుమార్, సందీప్ దేశ్‌ముఖ్, సందీప్‌గౌడ్, రవిచరణ్ రెడ్డి, తాళ్ల శ్రీధర్, జయపాల్, సితారె కృష్ణ, నరేందర్ స్వామి, ప్రీతంరెడ్డి, పబ్బు భూమేష్, సుదర్శన్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి భాను ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు ఆకాంక్షించారు.

# కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరాపై ప్రత్యేక అధికారి పర్యటను

**- నిల్వలు, పంపిణీపై సమగ్ర సమీక్ష**



**కామారెడ్డి,డిసెంబర్ 31(డిడి9 వార్త):** కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ పరిస్థితులపై సమీక్ష నిర్వహించేందుకు హైదరాబాదు వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారి శైలజ బుధవారం జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ముందుగా జంగంపల్లి ప్యాక్స్ ను సందర్శించి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ,ప్రతి రైతుకు ఎకరానికి గరిష్టంగా మూడు యూరియా సంచులు మాత్రమే పంపిణీ చేయాలని,అలాగే ఎకరానికి మించి సాగు చేసే రైతులకు అవసరమైన యూరియాలో 50 శాతం వెంటనే, మిగతా సంచులను 15 రోజుల వ్యవధిలో అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం కామారెడ్డిలోని గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించి ఈపాస్ వ్యవస్థ, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ధరల బోర్డులు, యూరియా నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. తదుపరి సదాశివనగర్ ప్యాక్స్ సొసైటీను కూడా సందర్శించి అక్కడి యూరియా సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి రామమోహన్, సహాయ వ్యవసాయ అధికారులు అపర్ణ, టెక్నికల్ ఏడీఏ విజయభారతి, స్టేట్ ఆఫీస్ ఏఓ షర్మిల, టెక్నికల్ ఆఫీసర్ శివ, మండల వ్యవసాయ అధికారులు పవన్, ప్రజాపతి, నరేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలి



**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన పక్కాగా జరగాలని, వార్డుల విభజనలో లోపాలను సరిదిద్దాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ శ్రావణిని కలిసి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాలెపు రాజు, పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత ఓటర్ల జాబితాలో అనేక అక్రమాలు ఉన్నాయని ఆరోపించారు. చనిపోయిన వారి పేర్లు, వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, అలాగే ఇతర ఊర్లలో స్థిరపడిన వారి పేర్లు ఇంకా జాబితాలో కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని కోరారు. కొత్తగా నమోదయ్యే ఓట్లను బీఎల్ఓల ద్వారా క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన తర్వాతే తుది జాబితాలో చేర్చాలని సూచించారు. వార్డుల విభజన, ఓటర్ల విభజన అస్తవ్యస్తంగా ఉందని, దీనివల్ల ఓటర్లు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి పోల్కం వేణు, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచేటి గంగాధర్, సీనియర్ నాయకులు ఆకుల శీను, సుంకరి రంగన్న, జాగిర్ధర్ శీను, ప్రధాన కార్యదర్శి ఖండేశ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు బాండ్లపల్లి నర్సారెడ్డి, పోచంపాటి శ్రీను, కార్యదర్శి కుమార్, బాశెట్టి రాజ్ కుమార్, దళిత మోర్చా అధ్యక్షులు శేఖర్, బీజేవైఎం అధ్యక్షులు ఉదయ గౌడ్, కుక్కునూరు లింగన్న, విజయ్ ఆనంద్, మిరియాల కిరణ్, చిట్టి బాజన్న తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో 102 అంబులెన్స్ పైలెట్ల నియామకం

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** జిల్లాలో 102 అంబులెన్స్ వాహనాల్లో ఖాళీగా ఉన్న పైలెట్ (డ్రైవర్) పోస్టుల భర్తీకి ఈ నెల 2, 3 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఈఎంఆర్?ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ జిల్లా ఇన్?ఛార్జి జనార్దన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పైలెట్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయస్సు 23 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన వారు నిజామాబాద్ జిల్లా పరిధిలోనే విధులు నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు తమ వెంట ఎస్సెస్సీ ఒరిజినల్ మెమో, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ (బ్యాడ్జ్ తప్పనిసరి), మెయిల్ ఐడీ, వ్యక్తిగత మొబైల్ నంబర్ తీసుకుని రావాలని, అన్ని ధ్రువపత్రాల్లో పుట్టిన తేదీ ఒకే విధంగా ఉండాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. జిల్లా జనరల్ ఆస్పత్రి ఆవరణలోని 108 కార్యాలయంలో ఉదయం నుంచే ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయి. ఇతర పూర్తి వివరాల కోసం 9100799161 నంబరును సంప్రదించాలని ఆయన సూచించారు.

# నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఇలా త్రిపాఠి బాధ్యతల స్వీకరణ

**నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :** నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారిణి ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం బదిలీ అవ్వగా, ఆయన స్థానంలో ఇలా త్రిపాఠి నియమితులయ్యారు. బుధవారం కలెక్టరేట్‌కు చేరుకున్న ఆమెకు జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.



అనంతరం ఆమె నేరుగా తన ఛాంబర్‌కు చేరుకుని బాధ్యతలు స్వీకరిస్తూ దస్త్రంపై సంతకం చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ ఏవో ప్రశాంత్‌తో పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు ఆమెకు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కబ్జాకు గురైన పంచాయతీ స్థలం స్వాధీనం

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :**
ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాదీలో గత కొంతకాలంగా ఆక్రమణలో ఉన్న గ్రామ పంచాయతీ స్థలాన్ని సర్పంచ్ కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో బుధవారం పాలకవర్గం స్వాధీనం చేసుకుంది. 2010లోనే జిల్లా కలెక్టర్ ఈ 285 గజాల స్థలాన్ని గ్రామ పంచాయతీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, అప్పటి పాలకవర్గం దీనిని స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం వహించిందని సర్పంచ్ తెలిపారు. కలెక్టర్ ఉత్తర్వుల ఆధారంగా బుధవారం పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ గంగాధర్, వార్డు



సభ్యులతో కలిసి సర్పంచ్ సదరు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆ స్థలం గ్రామ పంచాయతీకి చెందినదిగా ప్రకటిస్తూ అక్కడ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదని, ఇకపై ఈ స్థలంలోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# యూ పి ఐ: రేపటి నుంచి కొత్త యూ పి ఐ రూల్స్! తెలుసుకోండి.

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :**

జనవరి 2026 నుండి యూ పి ఐ (%ఖూ×%) లావాదేవీల పరిమితుల్లో కొన్ని ముఖ్యమైన మార్పులు రాబోతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%చీూజ×%), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) డిజిటల్ చెల్లింపులను మరింత సులభతరం చేయడానికి, అలాగే భద్రతను పెంచడానికి కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేశాయి.జనవరి 2026 నుండి ప్రధాన మార్పులు.. ప్రస్తుతానికి అందుతున్న సమాచారం ప్రకారం.. సాధారణ వ్యక్తిగత లావాదేవీల (%ూ2ూ%) పరిమితిలో పెద్ద మార్పులు లేకపోయినా కొన్ని ప్రత్యేక కేటగిరీలలో లిమిట్స్ పెరగనున్నాయి.పెరగనున్న లావాదేవీల పరిమితి:సాధారణంగా ఒక రోజుకు %ఖూ×% పరిమితి రూ. 1 లక్ష వరకు ఉంటుంది. అయితే 2026 నుండి ఈ లిమిట్ ను రూ. 2 లక్షల వరకూ పెంచే అవకాశం ఉంది. అలాగే కొన్నింటికి మినహాయింపులు లేదా పెంపు ఉండవచ్చు. ఆసుపత్రి బిల్లులు , విద్యా సంస్థల ఫీజుల కోసం పరిమితిని రూ. 5 లక్షల వరకు పెంచే అవకాశం ఉంది. స్టాక్ మార్కెట్ %డ% ఇన్సూరెన్స్: ఐపీఓ (%ఖూూ%) సబ్‌స్క్రిప్షన్లు, ఇన్సూరెన్స్ ప్రీమియంల కోసం కూడా లిమిట్ పెంచాలని పరిశీలిస్తున్నారు. 2. సెకండరీ వెరిఫికేషన్, భద్రత.. ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి,




మొదటిసారి కొత్త వ్యక్తికి రూ. 2,000 కంటే ఎక్కువ పంపేటప్పుడు 4 గంటల టైమ్ విండో లేదా అదనపు వెరిఫికేషన్ ఉండవచ్చు. దీనివల్ల పొరపాటున వేరే అకౌంట్‌కు డబ్బులు పంపినా రికవరీ చేయడానికి అవకాశం ఉంటుంది.పెద్ద మొత్తంలో చేసే పేమెంట్స్ కు అదనపు వెరిఫికేషన్ అవసరం అవ్వొచ్చు. అంటే ఓటీపీ లేదా బయోమెట్రిక్ వెరిఫికేషన్ ద్వారానే ఎక్కువమొత్తంలో చెల్లింపు చేయగలుగుతారు.రోజువారీ గరిష్ట పరిమితి రూ. 6 లక్షలు:చిన్న చిన్న లావాదేవీల కోసం వాడే యూ పి ఐ లైట్ పరిమితిని కూడా పెంచే యోచనలో ఉన్నారు. పిన్ ఎంటర్ చేయకుండానే చేసే చెల్లింపుల పరిమితిని రూ. 500 నుండి రూ. 1,000 కి పెంచవచ్చు. ఇకపోతే సెప్టెంబర్ 15, 2025 నుండి అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారం.. వేర్వేరు కేటగిరీలకు వేర్వేరు పరిమితులు ఉన్నాయి. పెట్టుబడులు %డ% ఇన్సూరెన్స్: స్టాక్ మార్కెట్ (కాపిటల్ మార్కెట్స్), ఇన్సూరెన్స్ ప్రీమియంలు, లోన్ రీపేమెంట్స్ (ఈ ఎం ఐ, బి 2బి కలెక్షన్స్) కోసం ఒక్కో లావాదేవీకి పరిమితిని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచారు. ఈ విభాగాల్లో రోజువారీ గరిష్ట పరిమితి రూ. 10 లక్షలుగా ఉంటుంది. క్రెడిట్ కార్డ్ బిల్లులు: క్రెడిట్ కార్డ్ పేమెంట్స్ కోసం ఒక్కో ట్రాన్సాక్షన్ లిమిట్ రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెరిగింది. వీటి రోజువారీ గరిష్ట పరిమితి రూ. 6 లక్షలు. నగల కొనుగోళ్లు (జ్యువలరీ): బంగారం లేదా నగలు కొనుగోలు చేసేటప్పుడు ఒక్కో లావాదేవీకి గతంలో ఉన్న రూ. 1 లక్ష పరిమితిని రూ. 2 లక్షలకు పెంచారు.తీఅ

# కుమ్మన్ పల్లిలో విద్యార్థులకు ఎన్నారై దాతృత్వం



**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :**
బోధన్ మండలం కుమ్మన్ పల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు ఆస్ట్రేలియా ఎన్నారై దంపతులు అజయ్ రెడ్డి – రాధిక తమ ఉదారతను చాటుకున్నారు. తమ కుమారుడు శ్రేయస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూస్, స్కూల్ బ్యాగులు మరియు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణ పాల్గొని విద్యార్థులకు వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణ మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. విదేశాల్లో ఉంటూ తమ పుట్టిన గడ్డను మరువకుండా, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఏటీఎంల భద్రతపై రాజీ వద్దు: సీపీ సాయి చైతన్య

జిల్లాలో ఇటీవల ఏటీఎం కేంద్రాలే లక్ష్యంగా జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడంలో బ్యాంకులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్‌లో బ్యాంక్ అధికారులు, క్యాష్ సప్లై ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి ఆయన సమన్వయ భద్రతా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఏటీఎం సెంటర్ల వద్ద భద్రతా చర్యలు అరకొరగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి సెంటర్‌లో సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ఉండాలి. కనీసం 30 రోజుల రికార్డింగ్ అందుబాటులో ఉండేలా చూడాలి. దొంగతనానికి ప్రయత్నం జరిగిన వెంటనే అప్రమత్తం చేసేలా సెన్సార్లతో కూడిన ఆధునిక అలారం వ్యవస్థలను ఏర్పాటు చేయాలి.
ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించడంతో పాటు, రాత్రి సమయాల్లో పరిసరాల్లో సరైన వెలుతురు (లైటింగ్) ఉండేలా చూసుకోవాలి. ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తులు తారసపడినా, అసాధారణ ఘటనలు జరిగినా తక్షణమే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆదేశించారు. నగదు నింపే సమయంలో ఏటీఎం మెషీన్ల పనితీరును, వాటి స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించాలని క్యాష్ లోడింగ్ ఏజెన్సీలకు సూచించారు. శాంతిభద్రతల




పరిరక్షణలో బ్యాంకులు, పోలీసులు సమన్వయంతో పని చేసినప్పుడే నేరాలను అరికట్టగలమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి అభిప్రాయాలను సీపీ అడిగి తెలుసుకున్నారు.
?ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వై. వెంకటేశ్వర్ రావ్, మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, లీడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, పట్టణ సీఐలు శ్రీనివాస్ రాజ్, శ్రీనివాస్ మరియు వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# మంగల్‌పాడ్ పాఠశాలలో ఘనంగా 'ఫుడ్ ఫెస్టివల్'

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :**



ఎడపల్లి మండలంలోని మంగల్‌పాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ అలరించింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శనకు ఉంచారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చేపూరి వీణ ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 59 రకాల వంటకాలను ఆమె తిలకించారు. అనంతరం ఉపాధ్యాయులు, అతిథులతో కలిసి విద్యార్థులు చేసిన పదార్థాలను రుచి చూసి వారిని అభినందించారు. విద్యార్థుల్లో చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మకతను పెంపొందించడం అభినందనీయమన్నారు. అనంతరం సర్పంచ్ పాఠశాల పరిసరాలను పరిశీలించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబన్న, ప్రధానోపాధ్యాయురాలు వినోద, గ్రామ పెద్దలు చేపూరి శ్రీనివాస్ గౌడ్, కుంట శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి రాములు, ఉపాధ్యాయులు కంచిపురం శివరాజన్, నాగమణి, కేజియా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో అప్రమత్తంగా ఉండాలి

**బోధన్, నిజామాబాద్ జిల్లా డిసెంబర్ 31(డీడీ9 వార్త) :**
బోధన్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల విభాగంలో జరుగుతున్న పనులను, ఓటర్ల జాబితా డంపింగ్ ప్రక్రియను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. వార్డుల వారీగా, పోలింగ్ కేంద్రాల (పీఎస్) వారీగా ఓటర్ల వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా, జాబితాలో పేర్ల మార్పులు, చేర్పుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల విధులను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

